31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 06 జనవరి 2026 పేజీలు : 8

### నిషేధిత చైనా మాంజా

## అమ్మిన, వినియోగించిన కఠిన చర్యలు

**◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 5 :** జిల్లా పరిధిలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హెచ్చరించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జిల్లా పరిధిలో చైనా మాంజా విక్రయాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చైనా మంజాతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు. చైనా మాంజాతో తలెత్తే అనర్థాల పై అందరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయన్నారు. జాతీయ



హరిత ట్రైబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందన్నారు. ఈ యొక్క చైనా మాంజాను అమ్మినా, రవాణా చేసినా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్లకు గాని డయల్ 100 గాని ఫోన్ చేసి తెలపాలని సూచించారు.

# జీవిత చివరి అంకం వరకు ప్రజాసేవ చేస్తా

**◆అభిమానాన్ని మించిన హోదా లేదు**

**◆మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**

**◆జిల్లాలో ఘనంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల , జనవరి 5 :** జీవిత చివరి అంకం వరకు ప్రజాసేవ చేస్తానని, ప్రజల, కార్యకర్తల అభిమానాన్ని మించిన హోదా లేదని మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్లో జిల్లా కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులు మాజీ మంత్రి జీవన్ రెడ్డిని గజమాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలతో కలిసి కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల అంటే జీవన్ రెడ్డి, జీవన్ రెడ్డి అంటే జగిత్యాల అనే విధంగా జగిత్యాల నియోజక వర్గాన్ని అభివృద్ధి చేశానన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే జగిత్యాల నియోజకవర్గం లో అగ్రికల్చర్ కళాశాల, న్యాక్ శిక్షణ కేంద్రం, మహిళా డిగ్రీ కళాశాల, బెఎన్టియూ ఇంజనీరింగ్ కళాశాలలను ఏర్పాటు చేసి జగిత్యాలను ఎడ్యుకేషన్ హాబ్ గా మార్చనన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భూములను కంచెలు వేసి కాపాడితే నేడు ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించారన్నారు. దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించానని, జిల్లాలోని ప్రతి పల్లె





పల్లెకు తారురోడ్లు వేయించానన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోనే నిత్యం త్రాగునీరు అందించిన ఏకైక మున్సిపాలిటీగా జగిత్యాలను నిలిపానని, నిరుపేదలకు అండగా నిలిచేందుకు వీధివ్యాపారులకు తైబజార్' పన్నును రద్దు చేయించానన్నారు. కమ్మునూరు-కలమడుగు వంతెన నిర్మాణం చేసి సేవ చేసే అవకాశం ఇచ్చిన ప్రజల రుణం తీర్చుకునేలా అభివృద్ధి చేశానన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకు



అదనంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. రానున్న కాలంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దేశంలో అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, జగిత్యాల మున్సిపల్ 50 సీట్లను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. కార్యకర్తల అండదండలు, ప్రజల అభిమానానికి మించిన హోదాలు లేవన్నారు. ప్రజా సమస్యలను తన సమస్యగా భావించి వారికి అండగా నిలవడమే తన ధ్యేయమన్నారు. ఏ హోదాలో ఉన్న ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

### ప్రజలకు ఇచ్చిన హామీలను

## నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం

**◆కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్**

**చురకలు విలేకరి,మెట్పల్లి, జనవరి 5 :** ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అన్నారు. సోమవారం మెట్పల్లి పట్టణంలోని విధిత్రెడ్డి గార్డెన్లో మెట్పల్లి పట్టణం, మండలానికి చెందిన 72 మంది లబ్దిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన లబ్దిదారులకు అందించారు. అనంతరం ఇబ్రహీంపట్నం, మెట్పల్లి మండలాలకు చెందిన 56 నుంది లబ్దిదారులకు



మంజూరై, 14లక్షల 88వేల విలువగల సీఎంఆర్ ఎఫ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడుతూ గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాయని, మాజీ సీఎం కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలిచిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

**◆హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి**

**చురకలు విలేకరి,జగిత్యాల/మల్యాల,జనవరి 5 :** సంక్రాంతి సంబరాలు దేశవ్యాప్తంగా వివిధ పల్లెలలో, పట్టణాలలో కుటుంబ సభ్యుల ఆనందోత్సవాల నడుమ చాలా గొప్పగా వేడుకగా నిర్వహించుకోవడం ఒక గొప్ప ఆనవాయితీగా వస్తుందని, నేటికి తరగని ఉత్సాహంతో ఈ సంప్రదాయం అనేది కొనసాగిస్తుండడం చాలా ప్రశంసనీయమని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక మల్యాల క్రాస్‌రోడ్‌లోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో, కృష్ణానగర్ లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో,



విద్యానగర్‌లో గల అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెనెక్స్‌లో,శివ వీధిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ పాఠశాలలో పండుగ వాతావరణం తలపించే విధంగా నిర్వహించినటువంటి సంక్రాంతి సంబరాలు మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు ప్రత్యేకత ఉందని, ఈ పండుగ ద్వారా పల్లె వాతావరణం, పల్లెల ప్రాముఖ్యతను తెలుపుతుందన్నారు. రైతులకు చాలా గొప్ప పండుగని,అదేవిధంగా మహిళల సైతం ఈ పండుగను చాలా విశిష్టంగా పరిగణిస్తారన్నారు. ఈ పండుగలో ప్రధానమైనటువంటి ముగ్గులు చాలా సృజనాత్మకంగా ఆకర్షణీయంగా వేస్తారని,పిండి

2లో

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్



**చురకలు ప్రతినిధి కోరుట్ల జనవరి 05 :** కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణం కోరుట్ల మండలానికి చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా మొత్తం రూ. 12,46,000/- పన్నెండు లక్షల నలభై ఆరు వేల రూపాయల విలువ గల 37 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారుప్రభుత్వ సహాయంతో పేద ప్రజలకు తక్షణ సహాయం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## శబరిమలకు తరలిన అయ్యప్ప స్వాములు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 05 :** అయ్యప్ప దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వామిమాలధారులు ముస్తాబాద్ రాజు గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడులు కట్టుకొని శబరిమలకు తరలి వెళ్లారు.ఎల్లారెడ్డిపేట మండలంలోని అయ్యప్ప భక్తులు 41రోజుల పాటు అయ్యప్ప స్వామిదీక్ష తీసుకుని అయ్యప్ప మాల ధారణ చేశారు.ఎల్లారెడ్డిపేటకు చెందిన కందుకూరి రవి నారికేల స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలదారులు స్థానిక అయ్యప్ప దేవాలయంలో రాజు గురుస్వామిచే ఇరుముడులు కట్టుకొని శబరి మలకు తరలి వెళ్లారు.

## వాటర్ ట్యాంకర్‌ను నడిపిన సర్పంచ్ భర్త



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 5 :** కమాన్‌పూర్ మండలంలోని పెంచికలపేట సర్పంచ్ పల్లె మాధవి భర్త తానే వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌గా మారాడు. సోమవారం పెంచికలపేట గ్రామానికి చెందిన గొడుగు లచ్చయ్య మరణించగా ఆయన అంత్యక్రియల అనంతరం స్నానాలు చేసేందుకు ట్యాంకర్ ను తీసుకెళ్లారు.కాగా సిబ్బంది సమయానికి రాకపోవడంతో తానే డ్రైవర్గా మారి వారికి స్నానాలకు వాటర్ ట్యాంకర్ ను తీసుకెళ్లి అందజేశారు.దీంతో మృతుని కుటుంబ సభ్యులు సర్పంచ్ భర్త పల్లె నారాయణకు ధన్యవాదాలు తెలిపారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా ముందస్తు...

మొదటి పేజీ తరువాయి...



వంటలు చాలా రుచికరంగా చేయడమే కాకుండా పేదవారికి పంచి పెట్టడం చాలా గొప్ప అనుభూతినిస్తుందన్నారు. మహిళలు గౌరీ దేవి వ్రతాన్ని ఆచరించి మాంగ ల్యాన్ని, అష్టైశ్వర్యాలను పొందుతారన్నారు. చెడు మీద మంచి సాగించిన విధంగా భావిస్తారని ఈ పండుగ మన రాష్ట్రంలో మరియు పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర,ఆంధ్రప్రదేశ్లో ఆకాశమే హద్దుగా నిర్వహించుకుంటార న్నారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు, అదేవిధంగా ప్రాంగణాన్ని అందంగా పల్లె వాతావరణం తలపించే విధంగా అలంకరించి ఆలోచింప జేశారు.సంక్రాంతి పండుగలో ప్రధాన ఘట్టాలై న భోగి,నోములు,భోగి పళ్ళు, మంగళ గౌరీవ్రతం తదితర కార్యక్రమాలు ఉత్సాహంగా చేపట్టి పండుగ విశిష్టతను అద్భుతంగా వర్ణించారు ఈ కార్యక్రమం లో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెగడపల్లి మండల అధ్యక్షుడుని పరామర్శించిన ఎంపీ వంశీకృష్ణ

**-పెగడపల్లి మండలంలోని నూతన సర్పంచ్‌లను సన్మానించిన ఎంపి వంశీకృష్ణ**



**చురకలు విలేఖరి పెగడపల్లి, జనవరి 05 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ తల్లి నంచర్ల గ్రామంలోని స్వగృహంలో ఇటీవలే మృతి చెందగా, విషయం తెలుసుకున్న పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ సోమవారం నంచర్ల గ్రామంలోని వారి నివాసానికి ఎంపీ వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ తీరని నష్టం కుటుంబానికి తట్టుకోలేని లోటని పేర్కొంటూ, మృతాత్మకు శాంతి చేకూరాలని ఎంపి ప్రార్థించారు. అనంతరం పెగడపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఘనంగా సన్మానించారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని పేర్కొంటూ,ప్రజలకు చేరువగా ఉండి పారదర్శకంగా పాలన అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ... ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలబడటంతో పాటు గ్రామాల సమగ్ర అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్‌కు మాల సంఘం ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 5 :** పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాం పూర్‌మండలం ఇద్దులాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మామిడి లత అశోక్‌కు మాల సంఘం ఆధ్వర్యం లో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మామిడి లత అశోక్ మాట్లా డుతూ, గ్రామ అభివృద్ధి, సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి వర్గానికి న్యాయం చేస్తూ ప్రజల ఆశలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిపై నూతన సర్పంచ్‌కు ఉన్న దృఢ సంకల్పాన్ని ఈ సన్మాన కార్యక్రమం స్పష్టంగా చాటిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం అధ్యక్షు లు పనికెల ప్రదీప్, ఉపాధ్యక్షులు కంది రాము, మాల సంఘం నాయకులు చీదురు నరేందర్, మాజీ అధ్యక్షులు కూతురు రాజేందర్,పనికెల లాలయ్య, పనికెల రాజు,పనికెల కనుకయ్య, మామిడి రమేశ్,సభ్యులు దార రవి, దార సదానందం,దార మధు,కూతురు కిరణ్,మామిడి సదయ్య,మామిడి గణపతి,పనికెల కరుణాకర్,కంది లక్ష్మన్,కట్ల అనిల్,రౌతు బబ్బులు, ఔశోద్ రాజేష్,కూతురు అభిలాష్, విజయ్ కుమార్,పనికెల అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్, భద్రతపై విద్యార్థులకు అవగాహన

**-ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రమాదాలు దూరం**
**-ప్రతి ప్రయాణం సురక్షితం**
**:ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 5 :** రోడ్డు భద్రత మాసోత్స వాల సందర్భంగా పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ ఆధ్వర్యంలో రంగంపల్లి లోని మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ లో "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్,రోడ్డు భద్రత,సేఫ్టీచర్యలు, ర్యాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్,రాంగ్ రూట్, ట్రిపుల్ డ్రైవింగ్ చట్ట రీత్యా నేరం అని, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ తప్పనిసరి వినియోగం,మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై స్పష్టంగా అవగాహన కల్పించారు. చిన్న వయసు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో ప్రమాదాలను తగ్గించవచ్చని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ తెలిపారు. ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలను తెలుసుకుని, వాటిని తమ కుటుంబ సభ్యులకు కూడా తెలియజేసి రోడ్డు భద్రతకు తోడ్పడాలని ఆయన కోరారు.రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతున్న ప్రాణనష్టం తగ్గించాలంటే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ సూచించారు. సురక్షిత డ్రైవింగ్ అలవాట్లతోనే ప్రతి ఒక్కరూ తమ గమ్యానికి సురక్షితంగా చేరుకోవచ్చని ఇన్స్పెక్టర్ తెలిపారుఈ కార్యక్రమం లో ట్రాఫిక్ సీఐ అనిల్, ఎస్ ఐ రవీందర్, ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి లు పాల్గొన్నారు

## మంత్రి శ్రీధర్ బాబుకు సమ్మక్క జాతరకు ఆహ్వానం

**చురకలు ప్రతినిధి,కమాన్ పూర్ జనవరి 5 :** ములుగు జిల్లా తాడ్వాయి లో జరిగే సమ్మక్క సారమ్మ జాతరకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కి సోమవారం కోయ పూజలు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 28 నుంచి 31 వరకు జరగనున్న సమ్మక్క, సారలమ్మ మహాజాతరకు కుటుంబ సభ్యులతో కలిసి హాజరు కావాల్సిందిగా మంత్రి సీతక్క, వనదేవతల పూజారులు మంత్రులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ కుమార్ లను ఆహ్వానించారు. మంత్రులకు అమ్మ వార్ల జాతర ఆహ్వాన పత్రిక, బంగారం ప్రసాదాన్ని అందజేసారు. మంత్రి సీతక్కతో పాటు వన దేవతల పూజారులు కాక వెంకటేశ్వర్లు, సిద్దబోయిన జగ్గారావు, కాక సమ్మయ్యలు కూడా మంత్రులను అసెంబ్లీ ప్రాంగణంలో కలిసి ఆహ్వానించారు.



# విద్యుత్ వినియోగదారులకు ఫిర్యాదులకై 1912 టోల్ ఫ్రీ సేవలు

**-ప్రజలకు 24/7 అందుబాటులో టోల్ ఫ్రీ నంబర్**
**-ఎన్పిడిసిఎల్ ఎస్ఈ సుదర్శనం**



**చురకలు విలేకరి,జగిత్యాల, జనవరి 5 :** టిజిఎన్పీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించే క్రమంలో 1912 టోల్ ఫ్రీ సేవలను మరింత విస్తృత పరిచామని జగిత్యాల సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ బి. సుదర్శనం తెలిపారు.కార్పొరేట్ కార్యాలయం నుండి టోల్ ఫ్రీ సేవలు నిర్వహించబడుతున్నాయని,16 సర్కిళ్ల విద్యుత్ వినియోగదారులు ఈ టోల్ ఫ్రీ సేవలను సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు.సాంకేతికతను జోడించి సిబ్బందిని పెంచి టోల్ ఫ్రీ సేవలను మరింత పటిష్టపరిచామని తెలిపారు . టోల్ ఫ్రీ నంబర్ 1912 అని తెలిపారు .ప్రజల్లోకి విస్తృతంగా ఈ టోల్ ఫ్రీ నంబర్‌ను తీసుకువెళ్తున్నామని చెప్పారు.ట్రాన్స్ఫార్మర్ల ఫేయిల్యూర్లు , విద్యుత్ సరఫరాలో ఏటువంటి ఇబ్బందులు తలెత్తిన,బిల్లులో ఏమైనా హెచ్చుతగ్గులు ఉన్న,ఫ్యూజ్ ఆఫ్ కాల్స్ , విద్యుత్ మీటర్ల మార్పు,అన్ని రకాల కొత్త సర్వీసుల మంజూరుకు సంబంధించిన పేరు మార్పు,క్యాటగిరి మార్పు,లోడ్ మార్పు తదితర సమస్యల కొరకు టోల్ ఫ్రీ నంబర్1912 సంప్రదించి సేవలు పొందగలరని కోరారు.ఇందులో భాగంగా విద్యుత్ వినియోగదారుడు ముందుగా 1912 కు ఫోన్ చేయగానే అట్టి ఫిర్యాదును స్వీకరించి,స్వీకరించిన ఫిర్యాదును నమోదు చేసి,నమోదు తాలూకు సమాచారం సంబంధిత అధికారికి వెళుతుంది,అలాగే ఫిర్యాదు దారునికి,మెసేజ్ రూపంలో వెళ్తుందన్నారు.అట్టి ఫిర్యాదు ఆ అధికారి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటారన్నారు.1912పై వచ్చిన ఫిర్యాదులను ఉన్నత స్థాయి అధికారులు సమీక్షను నిర్వహించడం జరుగుతుందన్నారు.సమీక్షా చేయడం వలన త్వరిత గతిన పరిష్కారం అవుతాయాని వివరించారు.వినియోగదారుల ఫిర్యాదులు సత్వర పరిష్కారం కావడానికి టోల్ ఫ్రీ నంబర్లు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు.వినియోగదారుల అభిప్రాయం కూడా తీసుకోబడుతుందని అన్నారు.ఇప్పటి వరకు సర్కిల్ పరిధిలో 1912 ద్వారా 1372 సమస్యలు పరిష్కరించమని ఈ సందర్భంగా వివరించారు.విద్యుత్ అధికారుల ప్రజా బాట,పల్లె బాట,పొలం బాట : పొలం బాట ద్వారా ఇప్పటి వరకు సర్కిల్ పరిధిలో 203 పొలంబాట కార్యక్రమాలు నిర్వహించామని ఆయన వివరించారు.ఈ తనిఖీల్లో గుర్తించిన సమస్యలను తక్షణమే పరిష్కరించినట్లు పేర్కొన్నారు.303 వంగిన స్తంభాలను సరిచేశామని,1874 చోట్ల లూజ్ లైన్లను (వేలాడుతున్న వైర్లు) బిగించామని చెప్పారు. 1349 మధ్య స్తంభాలను (ఇంటర్ పోల్స్) ఏర్పాటు చేశామని చెప్పారు.వినియోగదారులకు మరింత మెరుగైన,నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి కంకణ బద్ధులై పనిచేస్తున్నామని వివరించారు.

# సమిష్టిగా గ్రామల అభివృద్ధి చేద్దాం

**-మండల పరిషత్ కార్యాలయంలో నుతన సర్పంచ్‌లకు సన్మాణంలో ఇబ్రహింపట్నం ఎంపిడిఓ సిహెచ్ గణేష్**



ఇబ్రహింపట్నం మండలం లో నుతనంగా ఎన్నికైన సర్పంచ్ లను మండలపరిషత్ కార్యలయం లో శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (05) :** సమిష్టిగా గ్రామల అభివృద్ధి చేద్దామని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల ఎంపిడిఓ సిహెచ్ గణేష్ అన్నారు. సోమవారం తెలిపారు. ఈసందర్భంగా ఎంపిడిఓ గణేష్ మాట్లాడుతూ పార్టీ లకు అతితంగా గ్రామల అభివృద్ధి చెసుకంద్దామనీ,అభివృద్ధి కోసం గ్రామలలో అదికారులు పుర్తి సహకారాన్ని అందిస్తారన్నారు. శానిటేషన్, డ్రేనేజి,రహదారుల శుభ్రత తదితర అభివృద్ధి పనులను ఎప్పటి కప్పుడు సమిష్టి గా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షుడు కాశీరెడ్డి బస్కర్ రెడ్డి, ఉపధ్యక్షుడు తరి రామనుజం, బస శ్రావణ్, బద్దం గోఫి,బండి రాజేష్, తోట రమేష్,కనుక నాగేష్, పోనుగంటి వెంకట్,బోనగిరి స్వాతి,చల్ల రక్షిత, పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే గేట్ సమస్య పరిష్కారించాలి




**-కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్,ఎంపి అరవింద్‌కు లేఖ**
**-జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌కు ప్రజావాణి లో వినతి**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (05) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలలోని అమ్మకపేట గ్రామ శివారులో ఉన్న రైల్వే గేట్ వద్ద సుదీర్ఘ కాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు, సికింద్రాబాద్ రైల్వే డివిజన్(ఎస్‌సిఆర్) సంబంధిత అధికారులకు,నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురికు ఇండియన్ పోస్టల్ ద్వారా సమస్య ను పరిష్కారానికి ఇబ్రహింపట్నం మండల కేంద్రనికి చెందిన వంశీ పిట్టల వినతి పంపడం జరిగింది.జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అధనపు జిల్లా కలెక్టర్ లత, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లను కలిసి వినతి పత్రలను ప్రజావాణి కార్యక్రమలలో ప్రజా సమస్యలను వంశీ అదికారుల దృష్టికి తిసుకెల్లరు. ఈకార్యక్రమంలో గూడ రాజశేఖర్, ఒర్రె మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభా పరీక్షలను పరిశీలించిన

# ప్రత్యేక తనిఖీ బృందం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 05 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం వెల్గటూర్, శాఖాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థుల ప్రతిభ సామర్థ్యాలను జిల్లా ప్యానల్ ఇన్స్పెక్షన్ బృందం సోమవారం పరిశీలించారు. ఈ తనిఖీ లో భాగంగా పాఠశాలలోని మౌలిక వసతులు, రికార్డుల నిర్వహణ, విద్యార్థుల మార్కుల వివరాలు ఆన్లైన్లో నమోదు తదితర అంశా లను పర్యవేక్షించారు. ప్రధానం గా మూడో తరగతి విద్యార్థులకు మాక్ టెస్ట్ నిర్వహణ తీరును పరిశీలించి ఫలితాల ఆధారంగా విద్యార్థులనూ మూడుగ్రూపులు గా విభజించి వారి సామర్థ్యాల మెరుగు కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు, కార్యక్రమంలో మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్, జిల్లా ప్యానల్ తనిఖీ టీం నోడల్ అధికారి ప్రశాంత్, బృందం సభ్యులు ఒజ్జ శ్రీనివాస్, కల్లెడ అశోక్ కుమార్, ప్రధానోపా ధ్యాయులు బందెల అనిల్ కుమార్,రంగ శ్రీనివాస్, సిఆర్పి వైద్య వెంకటేష్, ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

# గర్భిణులు,బాలింతలు, పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (05) :** గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలని ఇబ్రహింపట్నం సర్పంచ్ ల ఫోరం మండలాధ్యక్షుడు కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు.సోమవారం మండలం లోని అమ్మక్కపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎం సరితకు అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు సీమంతం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి అయిన పంచాయతీ కార్యదర్శి సరిత అంగన్వాడీ కేంద్రంలో సీమంతం చేసుకోవడం అభినందనీయమని కొనియాడారు . గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సరితను ఆదర్శంగా తీసుకొని, ప్రతి ఒక్కరు అంగన్వాడీ కేంద్రంలోనే సీమాంతలు చేసుకోవాలన్నారు.ప్రసూతికి ప్రభుత్వ దవాఖానలో చేరాలని,నాణ్యమైన వైద్యం అందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టిచర్లు పీ రామలక్ష్మి,బీ నవనీత,ఆశకార్యకర్తలు సీహెచ్ వనిత,జే రేణుక,ఐకేపీ వీఓఏ మాధవి,గర్భిణులు,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో వెల్గటూర్ కాంగ్రెస్ శ్రేణులు



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,జనవరి 05 :** జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డీ, వెల్గటూర్ మాజీ సర్పంచ్ మెరుగు మురళిగౌడ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్‌శ్రేణులు సోమవారం జగిత్యాలలో జరిగిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డీ జన్మదిన వేడుకల్లో పాల్గొనిశుభాకాంక్షలుతెలిపారు.జీవన్ రెడ్డి కి పుష్పగుచ్చం అంద జేసి,శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలోపాతగూడూరు సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డీ,జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గండ్ర శ్రీకాంత్ రావు,బిసిసెల్ మండల అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్,వార్డు సభ్యులు ఎనగందుల నరేష్,వెలగందుల సంతోష్,గుమ్ముల అజయ్ దావుల శశి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీ



**చురకలు ప్రతినిధి,కోరుట్ల జనవరి 05 :** కోరుట్ల మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల గుంలాపూర్ హాజీపురా అలాగే జిల్లా పరిషత్ బాలికల పాఠశాల కోరుట్లలను జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలనీ,పాఠశాల పరిసరాలలో పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలన్నారు అలాగే ఈ కార్యక్రమం కింద 3వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారురాబోయే గూజ పరీక్షలకు విద్యార్థులను సమర్థంగా సిద్ధం చేయాలని అలాగే గూజ ప్రత్యేక తరగతులను షెడ్యూలు ప్రకారం నిర్వహించాలని ఆదేశించారుఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం ప్రధానోపాధ్యాయులు నిషత్ అంజూమ్ ఉదయరూప వి. గంగాధర్ సి.ఆర్.పి పి. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# వీరయోధుల విగ్రహాలను ఒకే ప్రదేశంలో ఏర్పాటు చెయ్యాలి

**-ప్రజల డిమాండ్‌ను గౌరవించాలి**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (05) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం,అమ్మకపేట గ్రామానికి చెందిన వీరయోధుల త్యాగాలను చరిత్రలో నిలిపే విధంగా, గ్రామ పరిధిలో ఒకే ప్రదేశంలో వీరయోధుల విగ్రహాలను ఏర్పాటు చేయాలనే డిమాండ్ గ్రామ ప్రజల నుండి బలంగా వినిపిస్తోంది. ఈ మేరకు అమ్మకపేట గ్రామ సర్పంచ్ భాస్కర్ రెడ్డి ని, గ్రామపంచాయతీ సభ్యులకు గ్రామానికి చెందిన క్రాంతికుమార్ పులి సోమవారం వినతిపత్రం సమర్పించారు. వీరయోధుల త్యాగాలను విస్మరించడం గ్రామ చరిత్రకు అవమానమని,వారిని గౌరవించడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. వీరయోధుల విగ్రహాల ఏర్పాటు రాజకీయ లాభాల కోసం కాదని,పూర్తిగా ప్రజా ప్రయోజనార్థ మేనని తెలిపారు. యువతలో దేశభక్తి, త్యాగ స్ఫూర్తి పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. అందుకే గ్రామ పంచాయతీ పరిధిలో అనుకూలమైన భూమి స్థలాన్ని వెంటనే కేటాయించి, అవసరమైన అన్ని అనుమతులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు .ప్రభుత్వ నిబంధనలు, చట్టపరమైన మార్గదర్శకాలను పూర్తిగా పాటిస్తామని హామీ ఇస్తూ,ఈ అంశంపై ఆలస్యం చేస్తే గ్రామ ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిం చారు. గ్రామ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ గ్రామ పంచాయతీ సానుకూల నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు.

# ప్రధాన కాలువకు గండి

**-సారంగాపూర్, బట్టపల్లి, పోతారం రైతుల్లో ఆందోళన**



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 5 :** జిల్లాలోని సారంగాపూర్ మండలం బట్టపల్లి, పోతారం, సారంగాపూర్ గ్రామాలకు సాగునీరు అందించే ప్రధాన కాలువకు గండి పడటంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువ నుంచి డి-53 ద్వారా 12ఎల్ (సారంగాపూర్‌కు వచ్చే కాలువ) వైపు వచ్చే కాల్వలో గండిపడటంతో, ఆయా గ్రామాలకు సాగునీరు అందే పరిస్థితి లేకుండా పోయిందని రైతులు తెలిపారు. పంటల సాగు కీలక దశలో ఉన్న సమయంలో కాలువకు గండి పడటంతో నారుమడులు, పంట పొలాలు ఎండిపోతాయనే భయం నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, కూలీలపై ఖర్చు చేసినట్లు పేర్కొంటూ, తక్షణమే నీరు విడుదల చేయకపోతే తీవ్ర నష్టం వాటిల్లుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ గండిని వెంటనే పూడ్చి, మరమ్మత్తులు చేపట్టి సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఆర్ఎస్పీ అధికారులను రైతులు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే పంటలు పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. అదేవిధంగా, నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఈ అంశంపై చొరవ చూపాలని రైతులు కోరుతున్నారు. చెరువును సందర్శించి, అధికారులను కలిసి రైతులకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మూడు గ్రామాలకు సంబంధించిన సాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని రైతులు ఏకగ్రీవంగా డిమాండ్ చేస్తున్నారు.

# మున్సిపల్ ఓటర్ జాబితాపై ప్రజాప్రతినిధుల సమావేశం



**చురకలు విలేకరి, రాయికల్, జనవరి 5 :** మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్ జాబితా సవరణ, నవీకరణలపై ప్రజాప్రతినిధులతో మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్‌తో పాటు వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటర్ జాబితాలో పేర్ల తొలగింపులు, చిరునామా మార్పులు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా మిస్సవకుండా చూసుకోవాలని, డూప్లికేట్ పేర్లను తొలగించాలని అధికారులు సూచించారు. ఇల్లు ఉన్న వార్డులో కాకుండా వేరే వార్డ్ లో ఓటరుగా నమోదైతే నివాసముంటున్న ఇంటి వార్డులకు ఓటర్ గా మార్పు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఆధార్ కార్డు,ఓటర్ ఓటర్ లిస్టుపై ఉన్న హౌసింగ్ నెంబర్ ప్రకారంగా వార్డుల్లో ఓటరుగా నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రజాప్రతినిధులు తమ తమ వార్డుల్లో ఎదురవుతున్న సమస్యలను వివరించగా,వాటిని రాతపూర్వకంగా దరఖాస్తు అందిస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఓటర్ జాబితా సవరణకు సంబంధించిన గడువులు,అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని నిర్ణయించారు. ఈనెల 8 లోపు అభ్యంతరాలు తెలుపాలన్నారు. ఈనెల 10వ తారీఖు నాడు తుది ఓటర్ జాబితాను ప్రచురిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, మేనేజర్ వెంకట్, టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్, బిజెపి పట్టణ అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జనహృదయనేత జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి, రాయికల్, జనవరి 5 :** రాయికల్ పట్టణంతోపాటు మండలంలోని తదితర గ్రామాల్లో జనహృదయనేత మాజీ మంత్రి జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరిపారు. పట్టణం లోని గాంధీచౌక్,అంగడి బజార్ , భూపతిపూర్,మూట పెల్లి, ఇటిక్యాల్, లింగాపూర్,కొత్తపేట్,బోర్నపల్లి గ్రామాల్లో కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు .మండల కాంగ్రెస్ నాయకులు జగిత్యాల జిల్లా కేంద్రంలోని జీవన్ రెడ్డి ఇంటి వద్ద కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాయికల్ పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజా రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,పట్టణ మహిళా అధ్యక్షురాలు మమత,యూత్ మండల,పట్టణ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి,బత్తిని నాగరాజు,నాయకులు నాయకులు కొయ్యేడి మహిపాల్,బాపురపునర్సయ్య, ఎద్దండి దివాకర్,షాకీర్,మున్ను, కడకుంట్ల నరేష్,బత్తిని భూమయ్య, కొమ్ముల ఆదిరెడ్డి,తలారి రాజేష్,మంద రమేష్, కొత్తపెల్లి గోపాల్,చింతలపల్లి గంగారెడ్డి, మాలోతు ప్రసాద్, అశోక్, రాజారెడ్డి, మోబిన్,మసూద్, షంషీర్, రాజీవ్, జలపతి,తదితరులు పాల్గొన్నారు.

## వర్షకొండలో గ్రామసభ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (05) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వర్షకోండ గ్రామంలో గ్రామసభ జరిగింది. సోమవారం సర్పంచ్ పోనుకంటీ వెంకట్ మాట్లాడుతూ గ్రామంలో అందరికీ సహకారంతో అభివృద్ధి చేసుకునేందుకు తిర్మాణం చేసుకున్నారు. ఈకార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ ,పంచాయతీ వార్డుల సభ్యులు,మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ ఫిలిం వెల్ఫేర్ అవార్డు అందుకున్న గాలిపల్లి జగదీష్



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,జనవరి 05 :** కరీంనగర్ ఉమ్మడి జిల్లా కేంద్రంలో తెలంగాణ షార్ట్ ఫిలిం వెల్ఫేర్ మేకర్స్ అసోసియేషన్‌ఆధ్వర్యం లో ఆదివారం జరిగిన ఐదవ వార్షి కోత్సవంలో మెన్ ఫ్యాషన్ షో, మెసేజ్ ఓరియెంటెడ్ "చెల్లి ఇంటికి రావద్దు, రాఖీ కట్టద్దు" అన్న వదినకు, మంచి మెసేజ్ ఇచ్చిన షార్ట్ ఫీలిం నిర్మించి నటించి మెప్పించిన జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన గాలిపల్లి జగదీశ్ అవార్డు అందుకున్నారు. గత కొంతకాలంగా జగదీశ్ మెసేజ్ ఒరియంటెడ్ షార్ట్ ఫీలిమ్స్ నిర్మిస్తూ, నటించి మెప్పిస్తున్న విషయం తెలిసిందే, అవార్డు అందుకున్న సందర్భంగా వెల్గటూర్ మాజీ ఎంపీపీ తిప్పర్తి చంద్రమౌళి, టియుడబ్లుజెరాష్ట్ర కార్యవర్గ సభ్యులు నక్క లక్ష్మన్, ఆయనమిత్రులుసిరంగిసంతోష్, నక్కసురేష్,సంకోజు నరేష్, పెద్దూరి భరత్, గంద్ర రంజిత్ రావు,కుటుంబ సభ్యులు, తదితరులు అభినందించారు.

## పాత వార్డు ప్రకారం కాకుండా కొత్తగా వార్డుల విభజన చేపట్టాలి



**చురకలు విలేకరి,రాయికల్,జనవరి 5 :** పాత వార్డుల్లో హౌస్ నెంబర్ ప్రకారంగా వార్డు ఓటర్ జాబితాలో ఒక వార్డు నుండి మరోవార్డులోకి ఓటర్లు వెళ్లారని రహదారి, కాలనీలను పరిగణలోకి తీసుకొని కొత్తగా వార్డుల విభజన చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ కు ఇద పార్టీల ప్రతినిధులు సోమవారం వినతిపత్రాన్ని అందించారు. ఇంటి నెంబర్ ను పరిగణంలోకి కాకుండా ఒక కాలనీని యూనిట్ గా చేసుకొని వార్డులను విభజిస్తే పాలనపరంగా అభివృద్ధి పరంగా సులువుగా ఉంటుందన్నారు. ఇంటి నెంబరు ఒకచోట ఉండి మరో వార్డులో ఓటర్లుగా నమోదయ్యాలని ఇంటి నెంబర్లతో కాకుండా జగిత్యాల్ మున్సిపాలిటీ కాలనీలను యూనిట్ గా చేసుకుని 12 వార్డులకు సరిపడా ఓటరు ముసాయిదా జాబితాను తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మ్యాకల రమేష్,కల్లెడ ధర్మపురి, కొయ్యేడి మహిపాల్, రామ్మూర్తి,మున్ను,షాకీర్, మున్ను, పొన్నం శ్రీకాంత్, కడుకుంట్ల నరేష్,రాజీవ్, నాగరాజు,రాజారెడ్డి,శివ,కటకం సాయి, తదితరులు పాల్గొన్నారు.

# తప్పుల తడకగా మున్సిపల్ ఓటర్ జాబితా

**-ఒక డివిజన్లో నివాసముంటే మరొక డివిజన్‌లో ఓటు ఎలా సాధ్యం..?**
**-చనిపోయిన వారివి, డబుల్ ఓట్లను తొలగించండి**
**-క్షేత్రస్థాయిలో పరిశీలించి ఓటరు జాబితాలో లోటుపాట్లను సరిదిద్దాలని ఎంఐఎం నేత గులాం అహ్మద్ వినతి**



**చురకలు ప్రతినిధి, కరీంనగర్ జనవరి 5 :** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి ఓటర్ లిస్టు తప్పుల తడకగా ఉందని, పోలింగ్ స్టేషన్లకు అనుగుణంగా డివిజన్ లోని ఇంటి నెంబర్ల ఆధారంగా ఓటర్ల జాబితాను సరి చేయాలని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, సోమవారం మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఒక డివిజన్ లోని ఓటర్లను మరొక డివిజన్లో చేర్చారు. గతంలో ఎంఐఎం పార్టీ తరఫున గతంలో తాము లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ, ఎన్నో లోపాలను అందులో జిల్లా అధికారుల, మున్సిపల్ అధికారుల దృష్టికి తెచ్చినప్పటికీ ఓటర్ల జాబితాలో గతంలో జరిగిన పొరపాట్లే ఇప్పుడు ఉన్నాయని చెప్పారు. నగరంలోని మున్సిపల్ డివిజన్లలో ప్రకటించిన ప్రకారం ఇంటి నెంబర్ల ఆధారంగా సంబంధిత డివిజన్లలో ఓటర్లను పొందుపర్చి, ఓటరు జాబితాను సవరించాలి. సంబంధిత డివిజన్లలో లేనటువంటి ఓటర్లను వారు ప్రస్తుతం నివసిస్తున్నటువంటి డివిజన్లకు బదిలీ చేయాలని కోరారు. గతంలో జరిగినటువంటి లోపాలు పొరపాట్లు ప్రస్తుతం ఉన్న ఓటరు జాబితాలో స్పష్టంగా కనిపిస్తున్నాయని విమర్శించారు. పోలింగ్ స్టేషన్లను ఇప్పటివరకు తమరు ప్రకటించలేదని, ఓటరు జాబితాలో ఉన్న ఓట్లు సంబంధిత డివిజన్ పోలింగ్ స్టేషన్లకు సంబంధం లేకుండా ఉన్నాయని ఆరోపించారు. ఎంతమంది ఓటర్లకు ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నారో అది కూడా స్పష్టం చేయాలని విజ్ఞప్తి చేశారు. కుల గణన సర్వే ను ఇంటింటికీ తిరిగి క్షేత్రస్థాయిలో నిర్వహించాలని, చనిపోయిన వారి ఓట్లను లిస్టులో డబుల్ ఓట్లను గుర్తించి తొలగించాలన్నారు. ఒక్కో ఇంటిలో నలుగురు లేదా ఐదుగురు ఉన్నప్పటికీ కొన్ని ఇండ్లలో 20 నుంచి 30 వరకు ఓట్లు ఉన్నాయి. ఆ ఇండ్లలో అంత మంది ఓటర్లు లేనప్పటికీ ఇతర ప్రాంతాలకు చెందిన వారిని ఇక్కడ ఓటర్లుగా నమోదు కాబడినవి వాటిని తొలగించాలన్నారు. ఎక్కువగా ఓట్లు ఉన్న ఇండ్లను గుర్తించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఉన్న ఇండ్లలో ఉన్న వారిని కొనసాగించి డివిజన్లకు సంబంధం లేని ఇతర వ్యక్తుల ఓట్లను తక్షణమే తీసివేయాలని డిమాండ్ చేశారు.

## అంగన్వాడీ పాఠశాలలో ఘనంగా శ్రీమంతం



**చురకలు విలేఖరి పెగడపల్లి, జనవరి 05 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని శాలపల్లి గ్రామంలో గల అంగన్వాడీ పాఠశాలలో సోమవారం ఘనంగా శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన ఒకటవ వార్డు సభ్యురాలు గంగాధర శ్వేత కు అంగన్వాడీ పాఠశాలలో శ్రీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌కాప్రవేణి చామంతి-నవీన్, అంగన్వాడీ టీచర్ మంగ,అంగన్వాడీ ఆయమ్మ లక్ష్మీ,కొండి వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ముస్త్యాల యువత

**-మానవసేవే మాధవసేవా..**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 5 :** పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో ఇటీవల చనిపోయిన గోసిక సురేష్ కుటుంబాన్ని ముస్త్యాల గ్రామ యువత పరామర్శించి వారికి ఆర్థిక సహాయం కింద 35వేల రూపాయలను అందజేశారు.ఆలా ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలని సంకల్పంతో నేనున్నానని ముందుకొచ్చిన యువ డైనమిక్ లీడర్ కొమిరినేని మనోహర్ రావు తను ముస్త్యాల చేయూత అనే ఒక గ్రూపు తయారు చేసి గ్రూప్ సభ్యులందరి సహకారంతో మా వంతుగా బాధిత కుటుంబానికి 35వేల రూపాయలు అందజేశామని ఈ కార్యక్రమానికి సహకారం అందించిన ముస్త్యాల గ్రామ చేయూత గ్రూప్ సభ్యులందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జంబోజ రాజేందర్,బెల్లంకొండ కనకయ్య, సిద్ధ శేఖర్, సుందిళ్ళ కృష్ణ, బెల్లంకొండ ప్రసాద్, బొంతల శ్రావణ్, జక్కుల రక్షిత్, కాల్వల సాయి, ఉదురుకోట కుమార్, గుర్రం మహేష్, మెరుగు మల్లేష్,బుపెల్లి ప్రేమ్,కోమిరినేని సాయి,ఎల్లోల మల్లేష్,జనగాం అనిల్ రమేష్,మరియు తదితరులు పాల్గొన్నారు.

# దౌర్జన్యం చేస్తున్న మహిళపై చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బాధితులు**



**చురకలు ప్రతినిధి, హనుమకొండ జనవరి 05 :** తమపై దౌర్జన్యం చేస్తున్న మహిళపై చర్యలు తీసుకోవాలని హనుమకొండ గుండ్ల సింగారం గ్రామానికి చెందిన బౌతు అన్నపూర్ణ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ కు ఫిర్యాదు చేశారు. అన్నపూర్ణ తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండ గుండ్ల సింగారం సర్వే నెంబర్ 175 లోని ప్లాట్ నెంబర్ 22ను తమ 2017లో కటకం కవిత దగ్గర కొనుగోలు చేసి దానిలో ఇల్లు నిర్మించుకున్నామని దాని పక్కనే ఉన్న ప్లాట్ నెంబర్ 26 ఖాళీగా ఉండేది దానిని ధార సీత కొనుగోలు చేసి అప్పటి నుండి తన కొనుగోలు చేసిన స్థలంలోని కొంత భాగం తమ ఇంటి లోపల ఉంది అని దౌర్జన్యం చేస్తూ గొడవకు దిగుతుందని ఆరోపించారు. ఇదే విషయమై గతంలో తహసిల్దార్ కు ఫిర్యాదు చేయగా వారు వచ్చి సర్వే చేసి హద్దులు నిర్ణయించారని కానీ హద్దులు కరెక్ట్ కాదు అని మళ్లీ తమ పహారి గోడను కూలగొట్టి తమ ఇంటి లోపల పిల్లర్ వేసిందని అన్నారు. తాము భయభ్రాంతులకు గురై డయల్ 100కు కాల్ చేయగా పోలీసులు వచ్చి సర్ది చెప్పే ప్రయత్నం చేసిన వినకుండా తమపై బెదిరింపులకు దిగుతుందని అన్నారు. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో విచారణ చేసి తమను భయభ్రాంతులకు గురి చేస్తున్న మహిళపై తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు.

## బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 5 :** రామగిరి మండలంలోని బేగంపేట్ నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు మరియు అంగన్వాడి కేంద్రం నందు అన్నప్రాసన మరియు అక్షరాభ్యాసం కార్యక్రమంలో భాగంగా మహిళలకు జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత మాట్లాడుతూ బాల్య వివాహ నిషేధ చట్టం గురించి వివరిస్తూ ఆడపిల్ల వయసు 18 సంవత్సరాలు నిండకముందే వివాహం చేసుకున్నట్లయితే వాటి వల్ల శారీరక ,మానసిక సమస్యలు తలెత్తుతాయని,విద్యాభివృద్ధికి అవి ఆటంకమని తెలిపారు. పోక్సో చట్టం,ఉన్నత విద్య,చైల్డ్ హెల్ప్ లైన్1098, మహిళా హెల్ప్ లైన్ 181 మరియు లింగ నిర్ధారణ చట్టం,ప్రభుత్వ పథకాలు వాటి వినియోగ డి అడిక్షన్ సెంటర్ కోఆర్డినేటర్ శ్యామల మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వాటి వల్ల జరుగుతున్న నష్టాలు హెల్ప్ లైన్ నెంబర్ 14446 మొదలైన వాటి గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు శైలజ,సర్పంచ్ ఎం చంటి,ఉప సర్పంచ్ రేణుక,అంగన్వాడి టీచర్ సుమత,డి అడిక్షన్ సెంటర్ స్టాప్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరిని కలిసిన మాదిగ శక్తి అధ్యక్షుడు

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 5 :** ఉమ్మడి రాష్ట్ర మాజీమంత్రి మోత్కుపల్లి నరసింహులు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను ఆయన అధికారిక నివాసంలో మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్ని కలిశారు.ఈ సందర్భంగా మాదిగ ప్రొఫెసర్లు, ఓ.యూ ఉద్యమకారులు,వివిధ సంఘాల ప్రతినిధులు సుమారు 50 మంది మాదిగ ప్రతినిధుల బృందం మంత్రికి శాలువ,పూల బొకేతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం రాష్ట్రంలో మాదిగల పరిస్థితులపై చర్చించి, అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు పరిచేలా చూడాలని మంత్రి



అడ్లూరిని బొంకూరి సురేందర్ సన్నీ కోరారు.అసెంబ్లి ఎన్నికల్లో చేవెళ్ల భారీ బహిరంగ సభలో చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలు, ఎస్ సీలకు 18 శాతం రిజర్వేషన్లు,ప్రత్యేక కార్పొరేషన్లు, ఇలా దళిత సమాజానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరిచేలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి వెంటనే అమలు చేయాలని కోరినట్లు. ఇలా చేస్తే రాష్ట్రంలోని దళిత కుటుంబాలు అభివృద్ధిలోకి వచ్చి ఆర్థికంగా, రాజకీయంగా,సామాజికంగా ఎదుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘాల సీనియర్ నాయకులు, ప్రొఫెసర్లు, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి

**-పెగడపల్లి మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు గాజుల గంగ మల్లేశం**
**-స్థానిక ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులకు ఆత్మీయ సన్మానం**





**చురకలు విలేఖరి పెగడపల్లి, జనవరి 05 :** రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన సామాజిక వర్గాల్లో ఒకటైన పద్మశాలీలు రాజకీయంగా ఎదిగి తమ సత్తా చాటాలని పెగడపల్లి మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గాజుల గంగ మల్లేశం పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండలంలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆత్మీయ సన్మానం నిర్వహించారు.ఈ సంధర్భంగా గంగ మల్లేశం మాట్లాడుతూ...పద్మశాలీలు అంటే ఓర్పు,సహనం కలిగి ఉండి సౌమ్యులుగా ఉంటారని సమయం వచ్చినపుడు శక్తిగా ఏర్పడతారని,అనేక రకాల వ్యాపార రంగాల్లో పద్మశాలీలు ఉన్నత స్థానంలో ఉన్నారని, పద్మశాలిలు ఐక్యంగా ఉండి రాజకీయాల్లో కూడా రాణించాలని,రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలవాలని గంగ మల్లేశం పిలుపు నిచ్చారు.మండల వ్యాప్తంగా గెలు పొందిన సర్పంచ్,ముగ్గురు ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులకు ఆత్మీయ సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం ప్రచార కార్య దర్శి కురిక్యాల శంకరయ్య,కార్యవర్గ సభ్యులు మహేశుని శంకరయ్య, మండల కార్యవర్గ సభ్యులు అందె వెంకటేశం,గాలిపెల్లి సత్తయ్య,భోగ గోపి, భోగ గంగాధర్,చేనేత ఐక్య వేదిక మండల అధ్యక్షుడు ఎలగొండ వెంకట రమణ,జిల్లా కార్యవర్గ సభ్యులు మహేశని శంకరయ్య,యువజన విభాగం అధ్యక్షుడు సాంబారు లక్ష్మి నారాయణ, రిటైర్డ్ ఉపాధ్యాయుడు గాజుల నర్సయ్య, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు,కుల బంధువులు పాల్గొన్నారు.

## నంచర్ల గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చెట్ల తొలగింపు




**చురకలు విలేఖరి పెగడపల్లి, జనవరి 05 :** జగిత్యాల జిల్లా పెకడపల్లి మండలంలోని నంచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని దుబ్బపల్లె దగ్గర చెట్ల కొమ్మలు రోడ్డుకు అడ్డంగా ఉండటంతో వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. రోడ్డుపైకి వచ్చిన చెట్లను, చెట్ల కొమ్మలను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం తొలగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంటాల వనజ - శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కమాన్‌పూర్‌లో ఘనంగా ఉర్సు గంధం ఊరేగింపు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్,జనవరి 5 :** బేగంపేట్ పీర్ పహాడ్ ఉర్సు ఉత్సవాలలో భాగంగా ప్రతి సంవత్సరం నిర్వహించే ఉర్సు గంధం ఊరేగింపును కమాన్‌పూర్ ముస్లిం మైనారిటీ యువత ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా సాగిన ఈ ఊరేగింపు భక్తిశ్రద్ధలతో,శాంతియుత వాతావరణంలో కొనసాగింది.ఈ కార్యక్రమానికి కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, ఉర్సు గంధం ఊరేగింపులో పాల్గొన్నారు. మతపరమైన ఉత్సవాలు సామరస్యాన్ని పెంపొందించేవిగా ఉండాలని, గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో కలిసి జీవించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ ఊరేగింపులో కమాన్‌పూర్ ఉపసర్పంచ్ రఫీక్ సోహెల్‌తో పాటు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### సిసి రోడ్లు,మురుగు కాల్వల నిర్మాణానికి

# శంఖుస్థాపన చేసిన సుడా చైర్మన్

**-ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసమే అంతర్గత రోడ్ల, మురుగు కాల్వల నిర్మాణం చేపడుతున్నాం**
**-సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జనవరి 05 :** విద్యానగర్ 21 వ డివిజన్ లో 20 లక్షలతో సిసి రోడ్డు,మురుగు కాల్వ నిర్మాణానికి మరియు రాంచంద్రాపూర్ కాలనీ 11 వ డివిజన్ లో 25 లక్షలతో సిసి రోడ్లు,మురుగుకాల్వ నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ఈ అంతర్గత రోడ్లు,మురుగు కాలువలు నిర్మిస్తున్నామని రాబోయే రోజుల్లో మిగిలిపోయిన అన్ని పనులను త్వరిత గతిన పూర్తిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమాలలో బోనాల శ్రీనివాస్, వరాల నర్సింగం,చేవెళ్ల మల్లికార్జున్, ఊరడి లత,వెన్నం రజితా రెడ్డి మిర్యాల శ్రీధర్ రెడ్డి,గుడిపాటి రమణా రెడ్డి,తాళ్లపల్లి మహేష్ గౌడ్, భూపతి జగన్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి,సుతారి శ్రీనివాస్,నాగరాజు, అనిత,స్వప్న,కవిత తదితరులు పాల్గొన్నారు.



### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# విద్యార్థులకు వాటర్ ప్లాంట్ వితరణ



**చురకలు విలేఖరితిమ్మాపూర్ జనవరి 05 :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ లోని ప్రాథమిక పాఠశాలలో కరీంనగర్ మానేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను మానేరు లయన్ క్లబ్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్‌తో కలిసి 320+ (జి) లయన్ సింహరాజ్ కోదండరాం ప్రారంభించారు.అలాగే విద్యార్థులకు టై, బెల్ట్ లతో పాటు ఐడి కార్డ్‌లను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లయన్ సింహరాజ్ కోదండరాం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ మానేరు ఆధ్వర్యంలో జిల్లాలో ఇప్పటికే పలు సేవా కార్యక్ర మాలు చేస్తున్నట్లు తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తు చదువు పై మాత్రమే ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాన్యమైన తాగు నీటిని అందించాలని ఉద్దేశంతో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశామని చెప్పారు.భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుజ్జులశ్వేత ప్రణిత్ రెడ్డి,ఉప సర్పంచ్ పొలంమల్లేష్‌యాదవ్, లయన్ అధ్యక్షులు ముత్యం శేఖర్ గౌడ్, సెక్రటరీ జిల్లా కృష్ణ,ట్రెసరర్ సంద రాజశేఖర్,ప్రధానోపాధ్యాయులు ఆన్నాడి లక్ష్మణ్ రెడ్డి, రేవెల్లి తిరుపతి,డిస్టిక్ క్యాబినెట్ ట్రెసరర్ సింగిరెడ్డి వాసుదేవ రెడ్డి, ట్రెజరర్ గాలిపల్లి వెంకట్ , వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

### ఘనంగా ముగిసిన

# పీర్ పహాడి దర్గా ఉరుసు ఉత్సవాలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 5 :** రామగిరి మండలంలోని బేగంపేట గుట్టపై గల పీర్ పహాడి దర్గా పుడుసు ఉత్సవాలు సోమవారంతో ఘనంగా ముగిశాయి.రామగిరి మండలంలోని బేగంపేట్ గ్రామంలో పీర్ పహాడీ షరీఫ్ దర్గా వద్ద నిర్వహించే ఉర్సు ఉత్సవాలు లలో భాగంగా బేగంపేట్ గ్రామంలో దర్గా నిర్వాహకులు ముజాయిద్, కట్ల శ్రీను, బాబా ఆధ్వర్యంలో నిర్వహించే ఉర్సు ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొన తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ..లి మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ ఉత్సవాలు ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుంది అన్ని ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అర్ధరాత్రి సందల్ ఉత్సవం సంప్రదాయబద్ధంగా ఈ సందర్భంగా కవ్వాలిఫాతిహా, దువాలు ముస్లిం ఆచారాల ప్రకారం నిర్వహించారు.పీర్ పహాడ్ ఉర్సు ఉత్సవాలకు ముస్లింహిందూ భక్తులు తేడా లేకుండా పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్బార్ వద్ద మొక్కులు చెల్లించుకున్నారు.మతభేదాలు లేకుండా అందరూ కలిసి పాల్గొనే ఈ పీర్ పహాడ్ ఉర్సు ఉత్సవాలు సామరస్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోస్థానిక సర్పంచ్ మంథని చంటి,ఉప సర్పంచ్ సందేలా రేణుక కుమార్,మరియు దర్గా కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# ఈ నెల 10న ఓటరు తుది జాబితా విడుదల

**-మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ టి.మోహన్**



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, జనవరి 5 :** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 10న ఓటరు లిస్టు తుది జాబితా విడుదల చేస్తామని మున్సిపల్ కమిసనర్ మోహన్ అన్నారు. రాష్ట్ర 2వ మున్సిపల్ సాధారణ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశించిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 1న వార్డుల వారీగా ఓటర్ల ముసాయిదా జాబితాను మున్సిపల్ కార్యాలయంలో నోటీసు బోర్డు వద్ద ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ముసాయిదా ఓటర్ల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలిసేందుకు సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఓటర్ల సౌకర్యార్థం ఈ ముసాయిదా జాబితాలను మున్సిపల్ కమిషనర్ కార్యాలయం వద్ద నోటీసు బోర్డుల్లో ప్రదర్శించినట్టు పేర్కొన్నారు. ఎస్ఈసీ అధికారిక వెబ్సైట్ (టీ–పోల్) లో కూడా డ్రాఫ్ట్ ఓటరు జాబితా అందుబాటులో ఉందని, మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్లందరూ ఈ ముసాయిదా జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేవో వెంటనే సరిచూసుకోవాలని సూచించారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 10వ తేదీలోగా ఫిర్యాదు చేయొచ్చని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ టి. మోహన్, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవో తిమ్మాపూర్ యూనిట్ క్యాలెండర్ ఆవిష్కరణ

**-కాళేశ్వరం సీఈ శ్రీనివాస్ గుప్తా**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జనవరి 05 :** ప్రభుత్వం గతంలో మాదిరిగా సంప్రదాయాలను పాటించడం లేదని కాళేశ్వర్ ఎఫ్ఏసీ సీఈ శ్రీనివాస్ గుప్తా అన్నారు. ఎల్ఎండీ కాలనీలోని ఎస్సీ సమావేశ మందిరంలో టీఎన్జీవో తిమ్మాపూర్ యూనిట్ క్యాలెండర్, గోడ పోస్టర్ ఆవిష్కరణలో టీఎన్జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దారం శ్రీనివాస రెడ్డి, సంగెం లక్ష్మణ్ రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఈ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ గతంలో ఉద్యోగులతో చర్చించి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకునే సంప్రదాయం ఉండేదని, ఇప్పుడు వాటిని పాటించడం లేదని అన్నారు. అద్దె భవనాలలను ఖాళీ చేయాలనే నిర్ణయంతో అధికారులు, ఉద్యోగులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఉద్యోగులకు, ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా అధికారులు ఉంటారని అన్నారు. కావాలని ఉద్యోగులను అధికారులు ఇబ్బంది పెట్టరని, ప్రభుత్వం నుండి వచ్చే ఒత్తిడి కారణం గా పనుల కోసం మాత్రమే ఒత్తిడి పెట్టాల్సి వస్తుందని తెలిపారు. ఉద్యోగులు ఆఫీసులో అన్నీ రికార్డులు నిర్వాహణ సక్రమంగా చేయాలని, కోత్తగా వచ్చిన ఉద్యోగులు పనులు నేర్చుకోవాలని సూచించారు. ఉద్యోగుల సమస్యలను అందరికీ కల్సికట్టుగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. టీఎన్జీవో సంఘానికి సంభ్యులే బలమని స్పష్టం చేశారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దారం శ్రీనివాస రెడ్డి, సంగెం లక్ష్మణ్ రావు మాట్లాడుతూ... టీఎన్జీవో సంఘానికి 80 ఏళ్ల చరిత్ర ఉందని, గత ప్రభుత్వంలో ఉద్యోగులుగా చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నుమాని తెలిపారు. ప్రభుత్వాన్ని దించే శక్తి మనకుందని నిరూపించినామని అన్నారు. ప్రతీ నెల ఒకటో తేదీని జితాలు ఇస్తున్న ఈ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సమస్యలు రాష్ట్ర స్థాయిలోనే పెండింగ్ లో ఉన్నాయని,ప్రతీ నెలా 1500కోట్ల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని రాష్ట్ర నాయకత్వం కోరింద న్నారు. పెండింగ్ బిల్లులు,డీఏలు, పీఆర్సీలు,హెచ్ఆర్ఏలు,హెల్తు కార్డులు, టీఏల కోసం ధర్నా చేసే పరిస్థితి నెలకొందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఉద్యోగుల ఆరణ్య రోధనలు ఎక్కువయ్యాయని అన్నారు. 317జీవో తీసుకొచ్చి భార్యాభర్తలను విడదీసినారని తెలిపారు. ప్రాథమిక సభ్యులే సంఘానికి బలమని, సంఘం నుండి ఎలాంటి పిలుపునిచ్చినా సభ్యులందరూ పాల్గొనాలని,సహకరిం చాలని కోరారు. అధికారులు,ఉద్యోగులు కలిసి పని చేస్తేనే గుర్తింపు వస్తుందన్నారు. సంఘ నాయకులకు మద్దతుగా నిలుస్తూ సభ్యులు చైతన్యంగా ఉండాలని,నాయకులను ప్రభుత్వాలు అరెస్టు చేస్తే సభ్యులు ఉద్యమించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ సమావేశంలో ఈఈ జగన్, టీఎన్జీవో తిమ్మాపూర్ యూనిట్ అధ్యక్ష, కార్య దర్శులు పోలు కిషన్,అంబటి నాగరాజు ,ఎన్జీపీఏలు వెంకటేశ్వర్ రావు,లెంకల రాంచంద్రారెడ్డి,ఉద్యోగ సంఘాల నాయకులు వొంటెల ప్రసాద రెడ్డి, రవీందర్ రెడ్డి,గంగారపు రమేష్, వెంకటరెడ్డి,పవన్,అశోక్ రెడ్డి. ధనలక్ష్మీ, కరుణ, సరిత, తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ వాహనాల డ్రైవర్లు బాధ్యతగా నడపాలి

**-హుజురాబాద్ ఎంవిఐ కంచి వేణు డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎంవిఐ వేణు**



**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)** స్కూల్, కాలేజీ వాహనాలు నడిపే డ్రైవర్లపై బాధ్యత ఎక్కువగా ఉంటుందని , విద్యార్థులు ప్రాణాలు తమ చేతిలో ఉన్నాయన్న విషయాన్ని ఎప్పుడు దృష్టి లో పెట్టుకుని వాహనాలు నడపాలని హుజురాబాద్ మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. సోమవారం హుజురాబాద్ లో అయన రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ప్రయివేటు పాఠశాలలు, కళాశాలల బస్సుల డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. పాఠశాల వాహనాల డ్రైవర్లు మద్యానికి, సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, ట్రాఫిక్ ఉన్నప్పుడు ఓవర్ టేక్ చేయొద్దని సూచించారు. బస్సు నడిపేప్పుడు అప్రమత్తంగా ఉండాలని, బస్సు కండిషన్, టైర్లు ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని, విధిగా లైసెన్సు రెన్యూవల్ చేసుకోవాలని, ఫిట్ నెస్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని, అనారోగ్యం తో ఉన్నప్పుడు యాజమాన్యాలకు సమాచారం ఇచ్చి ప్రత్యామ్యాయ ఏర్పాట్లు చేసుకునేలా చేయాలని సూచించారు. వాహనాల ఆర్సీ పత్రాలు, ఇన్సూరెన్స్, పొల్యూషన్ కంట్రోల్ సర్టిఫికెట్ అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు నిబంధనలు పాటించి విద్యార్థుల ను ప్రతినిత్యం సురక్షితంగా తరలించేం దుకు కృషి చేయాలని,పిల్లల కోసం, విద్యార్థులు కోసం ఇళ్లల్లో వారి తల్లి దండ్రులు వేయి కళ్ళతో ఎదురు చూస్తుంటారన్న విషయం మరిచి పో వద్దని, డ్రైవింగ్ చేసేటప్పుడు ఆందోళ నకు గురి కావద్దని అన్నారు. విద్యా సంస్థల యాజమాన్యాలు కూడా బస్సు ల, డ్రైవర్ల విషయాన్ని పర్యవేక్షించాలని అయన విజ్ఞప్తి చేసారు. హుజురాబాద్ డివిజన్లో రోడ్డు భద్రతా వారోత్సవాలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని, వాహనదారులు చైతన్యం అయితేనే రోడ్డు ప్రమాదాలు పూర్తిగా నివారిం చడం సాధ్యమని ఎంవిఐ కంచి వేణు స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డిఎంహెచ్ఓకు శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోలు



**చురకలు విలేకరి,జగిత్యాల,జనవరి 5 :** ఇటీవలే జగిత్యాల జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ జి.సుజాతను టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.ఎన్.శ్రీనివాస్,మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం జిల్లా అధ్యక్షులు ఏనుగంటి రాజేశం,జిల్లా కార్యదర్శి కుతుబుద్దీన్, టిఎన్జీఓ జిల్లా నాయకులు సుగుణాకర్,శైలజ, విజయలక్ష్మి,అరుణ,నారాయణ, సిహెచ్ఓ సాగర్ రావు, ఆరోగ్య విస్తీర్ణ అధికారులు రాజేశం,శ్రీధర్,రాంకుమార్, హెల్త్ ఎడ్యుకేటర్లు రమణ, భూమేశ్వర్,శంకర్,సీనియర్ అసిస్టెంట్ రమేష్, సుజాత, మురళీధర్, ఇందు శ్యామ్, శ్యామ్ సుందర్, సాగర్, మహేందర్, భాషమియా, శరత్, ఆజాద్, తిరుపతి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, రవీందర్ రాజేందర్, వినయ్, సునంద్, సాయి కృష్ణ, జలజ, సామ్రాట్, ఉద్యోగులు పాల్గొన్నారు .

## గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి



**చురకలు విలేకరి,మల్లాపూర్,జనవరి 5 :** గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తహసీల్దార్ రమేష్, ఎంపిడిఓ శ్రీకాంత్ పేర్కొన్నారు. . సోమవారం మండల కేంద్రంలోని నూతన గ్రామపంచాయతీ సర్పంచులు, ఉపసర్పంచుల ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో సంబంధిత అధికారులతో సమన్వయంతో పని చేస్తూ గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. అనంతరం నూతన సర్పంచులను,ఉపసర్పంచులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో లావణ్య, ఎంపీవో జగదీష్,ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఉప సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి మున్సిపల్ చైర్మన్ పదవి మాదిగలకు ఇవ్వాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 5 :** ధర్మపురి మున్సిపల్ చైర్మన్ పదవిని ఎస్సీలకు కేటాయించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. సోమవారం ధర్మపురి పట్టణంలోని ఎస్ హెచ్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెందోలి శ్రీనివాస్ మాట్లాడుతూ ధర్మపురి గతంలో గ్రామపంచాయతీ గా ఉన్నప్పటి నుండి గాని ఇప్పటివరకు గాని ఎస్సీ రిజర్వేషన్ రాలేదన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించి మాదిగలు ఇప్పటివరకు రాజకీయానికి దూరంగా ఉన్నారని, ఒక్కసారి ధర్మపురి చైర్మన్ పదవిని మాదిగలకు రిజర్వ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాయిళ్ళ రవికుమార్, బొల్లారపు మహేష్, బొల్లరపు రాజేష్, ఆశు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లోడింగ్‌లో నిబంధనలు పాటించాలి

**-అక్రమాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తాం**
**-క్వారీ వద్ద ప్రతి చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి**
**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**



**చురకలు విలేఖరి వీణవంక జనవరి 05 :** టీజీ ఎండిసి సిబ్బంది ఇసుక క్వారీ వద్ద ఇసుక లోడింగ్ చేసే సమయంలో ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలనీ, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు.ఇసుక రవాణా సందర్భంగా అక్రమాలకు తావు లేకుండా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. అక్రమాలకు పాల్పడితే మాత్రం ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.సోమవారం రాత్రి వీణవంక మండలం చల్లూరు లోని టీజీఎండిసి ఇసుక క్వారీ వేయింగ్ బ్రిడ్జి పనితీరును జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇసుక లారీ లోడింగ్ వేయిట్ ను స్వయంగా పరిశీలించారు.క్వారీ సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వే బిల్లులు డీడీలు, రికార్డులు పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిపి సిబ్బందికి సూచనలు చేశారు. ప్రతి లారీ ఇసుక లోడింగ్‌కు వచ్చే సమయం లో లారీలను వేయిట్ చేయాలని లోడింగ్ అయిన తర్వాత మళ్లీ ఒకసారి వేయిట్ చేయాలని సూచించారు. ఇసుక రవాణా చేసే ప్రతి లారీ ఎంట్రీ ఎగ్జిట్ వివరాలను సాండ్ ఆడిట్ యాప్ లో కచ్చితంగా నమోదు చేయాలన్నారు. రికార్డుల్లో ఎలాంటి తేడాలు ఉన్నా ఉపేక్షించేది లేదన్నారు. ఇసుకను తరలించే సమయంలో లారీ డ్రైవర్లు తప్పనిసరిగా ఇసుకపై టార్పాలిన్ కవర్లు కప్పి తీసుకెళ్లాలని సూచించారు. దీని వల్ల ఇసుక రోడ్డుపై పడకుండా ఉంటుందని వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవ న్నారు.కస్టమర్లు డిడి చెల్లించిన ప్రకారం ఇసుక లోడింగ్ చేయాలని ఎక్కడైనా తేడాలు వస్తే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.ఈ విషయంలో క్వారీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా ఇసుక లారీల డ్రైవర్లు అన్ని జాగ్రత్తలు పాటించాలనీ సూచించారు. లోడింగ్ వెయిటింగ్ చేసే సమయంలో సిసి కెమెరాలో రికార్డు అయ్యేలా పర్యవేక్షించాలని ఆ మేరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. లోడింగ్.లారీల వివరాల నమోదు చేసే గదిలో సీసీ కెమెరాలు అవసరమైన కంప్యూటర్లు అన్ని సక్రమంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ప్రతిదీ రికార్డు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎక్కడా ఎలాంటి నిర్లక్ష్యం వహించ కుండా సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని సూచించారు.లోడింగ్ విషయంలో ఎక్కడ కూడా నిబంధనలు అతిక్రమించవద్దని కలెక్టర్ సిపి సిబ్బందికి స్పష్టం చేశారు. అంతకుముందు వీణవంక మండలం మామిడాలపల్లి, మాన కొండూరు మండలం పచ్చునూరు గ్రామాల్లో ఇసుక చెక్ పోస్టులను కలెక్టర్ సిపి పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడ రికార్డులను తనిఖీ చేశారు. ప్రతి ఇసుక లారీ కి సంబంధించిన వే బిల్లులు డీడీలు జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు.తద్వారా అక్రమ రవాణా చేసే వాహనాలను నియంత్రించాలని పేర్కొన్నారు.అక్రమ ఇసుక రవాణా అక్రమ ఇసుక నిల్వలను అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని ఈ మేరకు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ సిపి సూచించారు.ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్,హుజురాబాద్ ఏసిపి మాధవి, వీణవంక మానకొండూరు తహసీల్దార్లు అనుపమ, విజయ్ టీజీఎండిసి ప్రాజెక్ట్ ఆఫీసర్ వినయ్ కుమార్ పలువురు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ రాళ్ళు,,, జంగమోని బోరుకు,,,

**-కంటూర్ కందకాళ్ళు దాటి యేదేచ్ఛగా ఫారెస్ట్ పరిదిలోని గుట్టకు జోరుగా మట్టి తవ్వాకాలు**
**-చోద్యం చూస్తున్న ఫారెస్ట్ అధికారులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 05 :** ఎల్లారెడ్డి పేట మండలం హారిదాస్ నగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పోచమ్మ రాళ్లు ఫారెస్ట్ పరిది లోని కంటూర్ కందకాలు దాటి గుట్టకు హారిదాస్ నగర్ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు యోదేచ్చాగా మట్టి తవ్వకాలను కొనసాగించారు. ఫారెస్ట్ అధికారులు ఆమ్యామ్యాలు తీసుకొని చోద్యం చూస్తున్నారని హారిదాస్ నగర్ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఫారెస్ట్ అధికారులు కొందరు టాక్టర్ యజమానుల వద్ద డబ్బులు లంచంగా తీసుకొని తరలించుక పోతున్న మట్టిని చూసి కూడా చూడనట్టు వ్యవహరిస్తు న్నారని గ్రామస్తులు అరోపిస్తున్నారు. జెసిబితో మట్టిని తవ్వించి పది ట్రాక్టర్ల తో వందలాది ట్రిప్పుల మట్టి యేదేచ్చగా సోమవారం తరలించుక పోయి ఒక ట్రాక్టర్ ట్రిప్పును 1300 రూపాయల చొప్పున అమ్ముకున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఈ విషయాన్ని జిల్లా ఫారెస్ట్ అదికారులకు పోటోలతో పిర్యాదు చేస్తామని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.జెసిబితో మట్టిని తవ్విన చోట ట్రాక్టర్లతో మట్టిన తరలించుక పోయిన చోట జిల్లా ఫారెస్ట్ అదికారులు పరిశీలిస్తే ఫారేస్ట్ కంటూర్ కందకాలు దాటి మట్టిని తీశారా లేదా అన్నది తేలుతుందని గ్రామస్తులు అంటున్నారు.

**ఫారెస్ట్ అదికారి వివరణ**

హరిదాస్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని జంగమోని బోరుకు మట్టి తీస్తున్న జెసిబి ట్రాక్టర్లను చూసి ఫారెస్ట్ అదికారి మోహాన్లాల్ ను వివరణ అడగగా ఫారెస్ట్‌కు సంబంధం లేని పట్టా ల్యాండ్ నుండి కొందరు వ్యక్తులు మట్టిని తీసుకపోతున్న మాట వస్తవమేనని విలేకరులకు చెప్పారు,తాం ఏవరి వద్ద డబ్బులను తీసుకోలేదని వివరణ ఇచ్చారు.

# అయ్యప్ప దీక్షా స్వాములకు ఇరుముడి చద్దర్లు, కండువాల వితరణ

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 05 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన దాదాపు 35 మంది అయ్యప్ప మాలధరించిన దీక్షాస్వాములు ఇరుముడితో అయ్యప్ప స్వామి దర్శనానికి శబరిమలకు వెళ్ళ నుండడంతో వెల్గటూర్ కు చెందిన జిల్లా కాంగ్రెస్ యువత ప్రధాన కార్య దర్శి, అయ్యప్ప భక్తుడు గంద్ర శ్రీకాంత్ రావు ఇరుముడి క్రింద తలపై ధరించే చద్దర్లు, కండువాలను సోమవా రం ఉదయం తమ ఇంటివద్ద స్వాములకు అందజేసి భక్తిని చాటుకున్నారు. ప్రతి యేటా ఆయన ఇరుముడి ధరించి వెళ్లే స్వాములకు వీటిని వితరణ చేయడం గమనార్హం.ఈ విదంగా అయ్యప్ప స్వామి పైనున్న భక్తిని చాటుకొంటున్న శ్రీకాంత్ రావును అయ్యప్ప దీక్షా స్వాములు ఆశీర్వదించి అభినందించారు .ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు,కాల్వ రమణయ్య,గంద్ర రంజిత్ రావు,సంకోజు నరేష్,గంట్యాల రాజేందర్,పెద్దూరి భరత్ కుమార్, బోడకుంటి రమేష్,తదితర స్వాములు పాల్గొన్నారు.



# ప్రజావాణితో సమస్యల పరిష్కారం



**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-ప్రజావాణిలో129 దరఖాస్తులను స్వీకరించిన అధికారులు**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 05 :** ప్రజావాణితో ప్రజాసమస్యలకు పరిష్కారం లభిస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజావాణిలో 129 దరఖాస్తులను ప్రజలనుండి రాగా ఆయా శాఖల అధికారులకు పంపారు. రెవెన్యూ శాఖకు 54,జిల్లా పంచాయతీ అధికారి 18,గృహ నిర్మాణ శాఖకు 11, జిల్లా విద్యాధికారికి 9,ఉపాధి కల్పన అధికారికి 6,డీఆర్డీఓ 5,జిల్లా సంక్షేమ శాఖ 4,ఎండీ సెస్,మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కు మూడు చొప్పున,జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి,నీటి పారుదల శాఖ 2, మత్స్య శాఖ,భూగర్భ జలాల శాఖ, పరిశ్రమల శాఖ, ఎస్పీ ఆఫీసు, జిల్లా వైద్యాధికారి,మైనార్టీ సంక్షేమ శాఖ, ఎక్సైజ్ శాఖ, జిల్లా రిజిస్టార్, శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ ఈఓ వేములవాడకు ఒకటి చొప్పున అర్జీలు వచ్చాయి.

# గ్రామాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



**-కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్**
**-ప్రణవ్ సమక్షంలో... కాంగ్రెస్ లో చేరిన చెల్పూరు వార్డు సభ్యులు**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 5 :** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యం అవుతుందని, గ్రామ పంచాయతీ వ్యవస్థను తమ ప్రభుత్వం బలోపేతం చేస్తుందని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఇటీవల వార్డు సభ్యులుగా ఎన్నికైన పలువురు ప్రణవ్ సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి అయన వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల్లో మెజారిటీ పంచాయతీలను కాంగ్రెస్ కైవసం చేసుకుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను సంపూర్ణంగా అమలు చేస్తోందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చకచకా జరుగుతోందన్నారు. రాబోయే మున్సిపల్, ఎంపిటిసి, ఎంపిపి, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల మహేందర్, వేల్పుల సునీల్ తదితరులు పాల్గొన్నారు.